# భవిష్యత్ఫలితాలు

గూడవల్లి భాస్కరాచార్యులు

ఆ సిగరెట్‌కొట్లో అణాకు బేడకు అప్పు పెడతానన్నా నేను అప్పు తీసుకొనవిది దేనికంటే—

వాడు అణాకు బేడకు అప్పు తీసికొని వెళ్లమన్నా నేను అట్లా తీసికొన్నట్టయితే "వీరుఎంత నమ్మ ఖరారు మవిషి కాకపోతే, నేను అప్పుపెడతానన్నా తీసికొనకుండా వుంటారా? వీరికి ఎంత అప్పుపెట్టితే అంతదబ్బుబాంకీలో వేసుకొన్నట్టే" అన్న అభిప్రాయం ఆ కొట్టుమనిషిలో ఏర్పడదు. ఎప్పుడన్నా నాదగ్గర నెలల పర్యంతరము కానీ కూడా లేనిపరిస్థితి రావచ్చు అప్పుడు ఒకే తడవగానో లేక రెండుమూడు తడవలగానో 10 పాకెట్లు సిగరెట్లు తీసికోటానికి అవకాశం వుంటుంది అప్పుడు అప్పు ఎగకొట్టినా కొంత అర్థం ఉంటుంది ఎందుకనంటే—వాటి ఖరీదు మూడు రూపాయలకు పైగా వుంటుంది గనుకట్టి దీని సత్ఫలితం భవిష్యత్తులోనే గాని. తాత్కాలికంగా కొద్దోగొప్ప కీడుమాత్రం వుంటుందేమో!

ఇక నీరెండో ప్రశ్నకు నా సమాధానం ఇది

ఇంటెదురుగావున్న రామయ్య చౌదరిగారి యింట్లో యీరెండు ఏండ్లబట్టీ అంత చనువుగా తిరగటం వారు చెప్పినదల్లా చేయటం. తెమ్మనదల్లా తేవటం. వెళ్లమన్న చోటుకల్లా వెళ్ళటం ఎందుకనంటే—.

ఈసంవత్సరం చదువు కాగానే వచ్చే సంవత్సరం కాలేజీలో చేరాలిగదా! అప్పుడు రామయ్య చౌదరిగారితో గలిగిన ఈరెండేండ్ల పరిచయాన్ని ఆధారం చేసుకుని. వారినుండి పెద్దమొత్తాన్ని నా చదువుకోసం విరాళంగా పొందవచ్చు సత్ఫలితం భవిష్యత్తులోనేగాని, తాత్కాలికంగా కొద్దోగొప్పో కీడుమాత్రం ఉంటుందేమో!

సరే! నీ ఆఖరుప్రశ్నకు నా సమాధానం ఇది.

ఇంటి ప్రక్కనవున్న 50 వేల ఆస్తిగల సుబ్బయ్యగారి ఏకైక పుత్రికను (పది సంవత్సరముల వయస్సు వుంటుంది) ఆదేరకంగా చూడటం, వింత సంభాషణలు ఆమెతో జరపటం ప్రేమోపన్యాసాలు ఇవ్వటం దేనికంటే—

నాకు పెండ్లికావటం కష్టం, నావికృతాకారం, పేదరికమే దానికి కారణాలు నేను ఇప్పుడునుంచీ ఆ అమ్మాయితో ఆరకంగా ప్రవర్తించడం మూలంగా నాయందు ఘాఢమైన ప్రేమ ఆమెకు 14 15 ఏండ్లవయస్సు వచ్చేటప్పటికి ఆమెలో పాతుకు పోతుంది ఇప్పటినుంచీ నేను ఈ రకంగా తంటాలు పడితేనేగాని. ఆయీడు వచ్చేటప్పటికి ఆ అమ్మాయి నన్ను పెండ్లి చేసుకోటానికి అంగీకారాన్ని చూపెడుతుంది; నాతో లేచిరావటానికి సాహసిస్తుంది; దీని సత్ఫలితం భవిష్యత్తులోనే గాని తాత్కాలికంగా కొద్దోగొప్పో కీడే వుంటుందేమో

"నా యీ సమాధానాలకు నీ అభిప్రాయం చెప్పితే మార్చుకోతగ్గ యేమన్నా వుంటే నేను మార్చుకుంటాను"

"ఐతేవిను—నా అభిప్రాయాలు చెప్తాను"

## 2

నీమొదటి సమాధానానికి నా అభిప్రాయం ఇది.

ఆ సిగరెట్ కొట్టువాడు నీకు 10 పాకెట్లు దాకా అప్పుపెట్టడం అసంభవం? ఎందుకనంటే నీవు వాడిదగ్గర కొంటూఉన్నంత కాలంలో అర్ధ పాకెట్ కంటె యెక్కువ సిగరెట్లు ఒకేసారిగా తీసికొని యుండలేదు: పైపెచ్చు ఆ కొట్టతనికి వ్యాపారంలో చాలా అనుభవంవుంది. ఏవ్యక్తితో ఎట్లామాట్లాడితే తనకొట్లో కొంటాడా అన్నది బాగాతెలుసు. నీకు అణా—బేడకు అప్పుపెడతా ననటంలో. నీద్వారా వచ్చేబేరాన్ని ఏయితరకొట్లదాకా పోనీయకుండా చేయడమే. అణా—బేడ ప్రతివ్యక్తి తీర్చతగ్గ అప్పు అనికూడా వాడి అభిప్రాయం అంతేగాని వాడుచచ్చి గీపెట్టినా నీకు 10 పాకెట్లు కాదుగదా ఒక పాకెట్ కూడా అప్పు ఇవ్వడు దీని దుష్ఫలితం భవిష్యతులోనే గాని తాత్కాలికంగా కాద్దో—గొప్పో మేలే వుంటుందేమో!

ఇక నీ రెండోసమాధానాన్కి నాఅభిప్రాయం ఇది

రామయ్య చౌదరిగారు 40ఎకరాల ఆసామన్న విషయం నీకూ తెలుసు. అంటే—మధ్యతరగతిలో కొచ్చేమనిషి. మధ్యతరగతుల మనుష్యులు వ్యక్తులను వీలయినంత వరకు వినియోగించు కోటమేగాని ఇతరులకు మేలు చేయరు. ముఖ్యంగా బీదలకు ఒసంగ చేయరు. అవసరం వస్తే కీడుమాత్రం చేస్తారు ఈ విషయంలో రామయ్య చౌదరిగారు ప్రప్రథములు. రామయ్య చౌదరిగారు పెద్దమొత్తాలు కాదుగదా నీకు చిల్లి కానీకూడా నీచదువుకు విరాళంగా ఇవ్వరు. వారు అప్పుడప్పుడు ఏమన్నా వస్తువులు తెమ్మన్నపుడు అర్ధణో—అణో నీ వేడవి వదిలినియ్యన్న సంగతి నీకుతెలుసు, అంటే—వారితో నీవు మెలగటం నష్టమేగాని. లాభం లేదన్నమాట. ఐతే నీకు 5 6 రూపాయిలు అప్పు పెట్టొచ్చు. నీవు 10 రోజులలో ఇవ్వక పోయినట్లయితే విన్ను యింటికి రానివ్వకపోవటం అటుంచి. మీనాన్నతో చెప్పి యిచ్చిన పైకాన్కి అసలు ఫాయిదాలతో సహా తీసికొంటారు. దీని దుష్ఫలితం భవిష్యత్తులోనేగాని తాత్కాలికంగా కాద్దో—గొప్పో మేలేనేమో!

నీఆఖరు సమాధానాన్కి నాఅభిప్రాయం:

సుబ్బయ్యగారి ఏకైక పుత్రిక విన్ను పెండ్లి చేసుకొనక పోవటం అటుంచి, నీకు మూతికూడా చూపి చదు ఎందుకనంటే—ఆ అమ్మాయికి 14,15 ఏండ్లవయస్సు వచ్చేటప్పటికి, ధనవంతులకు—పేదవాళ్లకు వున్న వ్యత్యాసం బాగా తెలుస్తుంది లేనివాళ్లమీద వున్నవాళ్లు చూపించవలసిన అధికార గర్వాతిశయాలు బాగా ఆమెకు ఆయీడు వచ్చేటప్పటికి జీర్ణించుకుంటాయి. అమెకు ఆయీడు వచ్చేటప్పటికి కామానికి తట్టుకోలేదన్నా నీకౌగిలిలోకి అప్పుడప్పుడు వస్తుందేమోనని అనుకుందా మనుకున్నా, ఉప్పొంగిన నరాలనయితం ముకుళింప చేసేంత ప్రభావం గలిగిన నీవికృతాకారాన్ని చూచి ఎట్లా ఆ అమ్మాయి నీపక్కకు వస్తుంది? ప్రస్తుతం ఆ అమ్మాయిది లేత హృదయం వికసించని మనస్సుకాబట్టి, నీవు ప్రేమోపన్యాసాలు ఇస్తే వాటిఅర్థం తెలియక చెవులప్పగించింది—ఏరకం పోజులో చూచినా సహించి వూరుకున్నది, నీవు చెప్పిందల్లా అర్థం చేసుకొని తనభిప్రాయాన్ని ఇవటాన్కి నీవు చేసిందల్లా చూచి తన సానుభూతిని చూపటాన్కి 'లైలా మజ్ను' సినిమాలో చిన్నలైలాగా యాక్టు చేసిన అమ్మాయని అనుకున్నావా ఏమిరా! యీ సుబ్బయ్యగారి 10 ఏండ్ల బాలికను చూచి?

దుష్ఫలితం భవిష్యత్తులోనే కాకుండా తాత్కాలికంగానైనా నీవు ఆమెద్వారా పొందదగ్గ సుఖఫలితం అణుమాత్రమైనా లేదేమో!

ఐనా నీభవిష్యత్తు ఎట్లావుంటుందో నేనెట్లా చెప్పగలను తాను కాలం యెప్పుడూ ఒక మాదిరిగా వుండదుగా!